بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 09.02.2018 (Telugu)**

## అతి తెలివిమంతులు, బాధ్యులు, వివేకి, సలహాదారులు, బీదలకు సహాయము చేయువారు, తమ శక్తులను దైవ మార్గములో వినియోగించువారు, నమాజులలో రోధించువారు, ఖిలాఫత్ విశ్వసనీయులు

## దైవ ప్రీతి కొరకు తమ జీవితమును గడుపుటకు ప్రయత్నించు వారు అదృష్టవంతులు

## సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనువడు మిర్జా గులాం అహ్మద్ గారు మృతి చెందినందున వారి సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 09.02.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా ఇట్లు ఉల్లేఖించిరి. ఎవరి అంత్యక్రియ ప్రార్థనలో వంద మంది ముస్లిములు పాల్గొని, వారందరు అతని క్షమాపణ కొరకు సిఫారసు చేస్తారో వారి సిఫారసు ఆమోదించబడును. మరో కథనములో ఇట్లు గలదు. ఒక వ్యక్తి పార్థివ దేహం వెళ్ళగా ప్రజలు ఆ వ్యక్తిని పొగడడం మొదలు పెట్టిరి. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అతను తప్పక స్వర్గమునకు వెళ్ళును. నేడు నేను రెండు అంత్యక్రియ ప్రార్థనలు చదివించవలసి యుండెను. అందుకే అంత్యక్రియ ప్రార్థనలు, సమాధి చేయు పద్ధతుల గురించి కొన్ని హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తులు, సమస్యలను ప్రస్థావించాలని నేను ముందుగా భావించితిని. కాని నేడు ఆయా విషయములను ప్రస్థావించుట అసాధ్యము. ఎందుకనగా జమాఅత్ ఏ సేవకుని, విశ్వసనీయతతో సమర్పణను నిర్వర్తించిన, ఖిలాఫత్ పట్ల విధేయుని గురించి నేడు నేను చెప్పదలచితినో వారి గురించి చాలా విషయములు అందినవి. వాటినే అతి కష్టమ్మీద చెప్పవచ్చును. వాస్తవానికి ఈ సంఘటనలు ఒక జీవిత సమర్పితుని కొరకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వంశస్తులకు, పదవిదారులకు, జమాఅత్ సభ్యుల కొరకు ఆచరించదగ్గ, ఆదర్శముగా గలవు. కొద్ది రోజుల క్రితం గౌ॥ మిర్జా అజీజ్ అహ్మద్ రజి. గారి సుపుత్రులు గౌ॥ మిర్జా గులాం అహ్మద్ గారు 78 సం॥ వయసులో మృతి చెందిన విషయము మీకు తెలిసినదే. అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో వారు మరణించిరి. - اناللہوانااليہراجعون

గౌ॥ మిర్జా గులాం అహ్మద్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మునిమనుడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గరిష్ట కుమారులైన హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి మనువడు, హజ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ గారి సుపుత్రులు. హజ్రత్ మీర్ ముహమ్మద్ అస్‌హాఖ్ రజి గారి అమ్మాయి కుమారు. నాకు కూడ బావ. వీరి తల్లి నసీరా బేగం హజ్రత్ మీర్ ముహమ్మద్ అస్‌హాఖ్ రజి గరిష్ట కుమార్తె. యదార్థమేమనగా నేనిప్పుడు ప్రస్థావించబోయే వారి సద్గుణములు ఈ బంధుత్వములను ప్రశంసనీయముగా చేయును. మిర్జా గులాం అహ్మద్ గారు మత సేవకులు, జీవిత సమర్పితులు, బలహీనత, అనారోగ్యముతో వున్నను, పెద్ద సోదరుడు మరణించిన తరువాత నేను వారిని నాజిర్ ఆలాగా నయమించినప్పుడు బాధ్యతలన్నిటిని ఎంతో చక్కగా నిర్వహించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. జీవిత సమర్పితునిగా వారి జీవితము మే 1962 నుండి ప్రారంభమైనది. వారు ప్రభుత్వ కళాశాల లాహొర్ నుండి ఎమ్.ఏ.పొలిటికల్ సైన్స్ చేసిరి. అనంతరం పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్ష వ్రాసి ఉత్తీర్ణులైరి. వారు స్వయముగా నాకిట్లు తెలిపిరి. ఈ పరీక్ష చాలా కఠినమైనది, అతి కష్టమ్మీద ఉత్తీర్ణులైతారని ప్రజలు అంటారు. అందుకే నేనీ పరీక్ష వ్రాసితిని. ఎక్కడా ఉద్యోగం లభించనందుకు ఇక్కడికి వచ్చారని ఎవరు అనకూడదని ప్రాపంచికపరంగా ఉత్తీర్ణుడనైన తరువాతనే జీవితము సమర్పించాలనే ఉద్దేశముతో కూడ ఈ పరీక్ష

వ్రాసియుంటిని. ఇందులో ఉత్తీర్ణులైనను ప్రభుత్వ ఉద్యోగము చేయక జీవితమును సమర్పించిరి. 1962లో జీవితమును వారు సమర్పించిరని నేనింతకు ముందే తెలిపితిని. నీవు పొందిన ఈ ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్య కూడ పొందమని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి. సూచించిరి. అప్పుడు వారు హజ్రత్ సయ్యద్ మీర్ దావూద్ అహ్మద్ గారితో హదీస్, ధార్మిక విద్యలు నేర్చుకొనిరి. 1964లో నా సోదరితో వారి వివాహమైనది. మౌలానా జలాలుద్దీన్ షంస్ గారు నికాహ్ చదివించిరి. వారికి ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలిగిరి. ఇద్దరు కుమారులు జీవిత సమర్పితులు. మూడవ కుమారుడు అమెరికాలో వుంటూ ప్రాపంచిక ఉద్యోగము చేయుచున్నను అక్కడ కూడ జమాఅత్‌నకు సేవలందించుచున్నారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మిర్జా గులాం అహ్మద్ గారి సేవలు ఇట్లు గలవు. నాజిర్ తాలీమ్‌గా వారు సేవలందించిరి. ఎడీష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మఖామీగా చాలా సంవత్సరలు పని చేసిరి. 1996 నుండి నాజిర్ ఆలా నియమితులయ్యే వరకు నాజిర్ దీవాన్‌గా విధులు నిర్వహించిరి. 2012 నుండి 2018 వరకు సదర్ మజ్లిస్ కార్‌పర్దాజ్‌గా కూడ వుండిరి. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి మరణము తరువాత నేను వారిని నాజిర్ ఆలా, అమీర్ మఖామీ, సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్యగా నియమించితిని. నాలుగవ ఉత్తరాధికారి హయాంలో వారు అనేక సార్లు తాత్కాలిక నాజిర్ ఆలా, తాత్కాలిక అమీర్ మఖామీగా నియమితులయ్యే అనుగ్రహము పొందిరి. ఇదే విధముగా మజ్లిస్ వక్ఫె జదీద్ సభ్యులుగా, 2016 నుండి 2018 వరకు సదర్ మజ్లిస్ వక్ఫె జదీద్‌గా కూడ వుండిరి. అన్సారుల్లాహ్‌లో వివిధ శాఖలు వారికి అప్పగించబడెను. అనంతరం నాయిబ్ సదర్ సఫె దువ్వమ్‌గా వుండిరి, అనంతరం నాయిబ్ సదర్ అయిరి. 2004 నుండి 2009 వరకు సదర్ అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌గా కూడ సేవలందించిరి. ఖుద్దాముల్ అహ్మదియ్యలో ముహ్‌తమిమ్‌గా పని చేసిరి. అనంతరం నాయిబ్ సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియ్యగా వుండిరి. ఎడిటర్ రివ్యూ ఆఫ్ రిలీజియన్స్‌గా వుండిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్ గారి ప్రైవేట్ సెక్రెటరీగా కూడ సేవలందించిరి. ఖిలాఫత్ లైబ్రేరి కమిటి సదర్‌గా కూడ వుండిరి. బుయూతుల్ హంద్ సొసైటి రబ్వా సదర్‌గా వుండిరి. ఫజ్లె ఉమర్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా వుండిరి. ఇదే విధముగా జల్సా సాలానాలో కూడ అనేక సంవత్సరములు సేవలందించిరి. రబ్వాలో జల్సా సాలానా జరిగినంత వరకు నాయిబ్ అఫ్సర్ జల్సా సాలానా, నాజిమ్ మిహ్నత్, తబర్రుకాత్ కమిటి అధ్యక్షులుగా, రిజిస్టర్ రివాయాత్ సహాబా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కమిటి సభ్యులుగా వుండిరి. మజ్లిస్ ఇఫ్తా సభ్యులుగా వుండిరి, తారీఖె అహ్మదియ్యత్ కమిటి సభ్యులుగా వుండిరి. ఖిలాఫత్ కమిటి సెక్రటరీగా వుండిరి. మేనేజింగ్ డైరెక్టర్ అష్షిర్కతుల్ ఇస్లామియ్యాహ్‌గా వుండిరి. 1989 సం॥లో వారిని, మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారిని, మరో ఇద్దరు అన్జుమన్ సభ్యులు 298సి సెక్షన్ క్రింద దైవ మార్గములో బందీలుగా వుండే అనుగ్రహము పొందిరి. 28 మే 2010 తేదీన లాహోర్‌లో సంభవించిన సంఘటనలో చాలా మంది అహ్మదీయులు అమరులైరి. జమాఅత్‌నకు ధైర్యము అందించుటకు, అమరుల కుటుంబీకులను కలవడానికి, క్షతగాత్రులను పరామర్శించడానికి అప్పటి నాజిర్ ఆలా పంపిన బృందమునకు మిర్జా గులాం అహ్మద్ గారు అధ్యక్షులుగా వుండిరి. అమరులను ఆసుపత్రికి తీసెళ్ళుచుండగానే వీరు చేరుకొనిరి. అనంతరం సుమారు రెండు వారాలు వారు లాహోర్‌లోనే గడిపిరి. ఏర్పాట్లను స్వయముగా పర్యవేక్షించిరి. ఆసుపత్రిలో వీరు క్షతగాత్రులను పరామర్శించడానికి వెళ్ళినప్పుడు అక్కడకి అప్పటి గవర్నర్ సల్మాన్ తాసీర్ కూడ చేరుకొని, పరామర్శించిరి. మిర్జా గులాం అహ్మద్ గారు వారి శ్రద్ధను ఇటు వైపు మళ్ళించుచు ఇట్లనిరి. అహ్మదియ్యా జమాఅత్‌నకు వ్యతిరేకంగా విద్వేషపూరిత విషయములను ప్రచారం చేయుచున్నందున ఈ దాడి సంభవించినది. ఒక గవర్నర్ స్థాయిలో మీరీ విషయము వైపు దృష్టి సారించగలరు. రాష్ట్ర మైనారిటి వ్యవహారాల మంత్రి జావేద్ మైకెల్ పరామిర్శంచడానికి వచ్చినప్పుడు కూడ వారు మంత్రిగారితో ఎంతో సాహసముతో ఇట్లనిరి. మీరు పరామర్శించడానికి వచ్చినందుకు మేము కృతజ్ఞతలు తెలుపుచున్నాము. కాని మేము అల్ప సంఖ్యాకులం కాదు. ఎందుకనగా మేము ముస్లిములము. ఇంకా మిర్జా గులాం అహ్మద్ గారిట్లనిరి. మీరు మంత్రివర్గ సమావేశములో ఈ విషయమును లేవనెత్తవలెను. జమాఅత్‌నకు వ్యతిరేకంగా కొనసాగుచున్న ప్రచారమును ప్రభుత్వము అంతము చేయవలెను. 29, 30వ తేదీలలో పత్రికా సమావేశము నిర్వహించిరి. స్విస్ నేష్నల్ టి.వి., బి.బి.సి., వాయిస్ ఆఫ్

అమెరికా, సహారా టీ.వి., చానల్ పై, దున్యా టి.వి. మొదలగు వాటన్నిటికి ఇంటర్‌వ్యూ ఇచ్చిరి. మేము ముస్లిములము, ముస్లిములనబడు మా ఈ బిరుదును ఎవరు గుంజుకోలేరని అందులో వారు స్పష్టముగా పేర్కొనిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ తమ ఒక ఖుత్బాలో తమ ఒక దివ్య స్వప్నము వినిపించిరి. వారిట్లనిరి. నేను నా పనులను పెంచుకోవలెనని ఆలోచించుచుంటిని. ఆ రాత్రి స్వప్నములో మియా అహ్మద్‌ను చూచితిని. వారు ఎల్లప్పుడు చాలా మంచి సలహాలు ఇచ్చేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ ఇట్లనిరి. తఫ్సీరె సఘీర్ చివరలో సూచనలు వ్రాసే బదులు నేను క్రొత్తగా అనువాదము చేయవలెనని వారే సలహా ఇచ్చి వుండిరి. అల్‌హందులిల్లాహ్ అనువాదము పూర్తి చేయు అనుగ్రహము లభించెను. చాలా సమస్యలు అందులో పరిష్కరించబడినవి. మియా అహ్మద్ గారు ఇచ్చిన సలహాను ప్రస్థావించిన స్వప్నము చాలా సుదీర్ఘమైనది.

ఒక ఉత్తరములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ వారికిట్లు వ్రాసిరి. చి॥ అహ్మద్! అస్సలాము అలైకుమ్. మీ ఇబ్బంది గురించి మీ ఉత్తరము నాకందినది. నీ కొరకు వినమ్రతపూర్వక ప్రార్థనలు చేస్తాను. మీ స్వభావములో అల్లాహ్ తఆలా సత్యము, పుణ్యము పెట్టెను. ఈ రెండు గుణములు గల వ్యక్తిని అల్లాహ్ తఆలా ఎన్నడు వృధా చేయడు. అల్లాహ్ తఆలా మీకు అనంత ఆధ్యాత్మిక ప్రగతి నొసంగుగాక! మనశ్శాంతితో కూడిన స్వర్గము ప్రసాదించుగాక!

వారి సతీమణి అమతుల్ ఖుద్దూస్ గారిట్లనిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి. అనారోగ్యము వున్నప్పుడు రోజు రాత్రి అక్కడికి వెళ్ళి డ్యూటి ఇచ్చేవారు. ఇదే విధముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మ హయాంలో కూడ ఖిలాఫత్‌తో చాలా వరకు కలిసి వుండేవారు. హుజూర్‌కు వారి పట్ల అపార నమ్మకముండెను. 1974లో చాలా కాలము వరకు రాత్రింబవళ్ళు అక్కడే వుండేవారు. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు కూడ. ఇంటికి వచ్చే అనుమతి లేకుండెను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మ వారిని ఒక సారిట్లు సత్కరించిరి. ఒక ఇజ్తిమా సందర్భమున హుజూర్! ప్రతిజ్ఞ చేయించగలరని వారు మనవి చేయగా నీవే చేయించమని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మ అనిరి. అనంతరం ఆజ్ఞాపించి వారితో ప్రతిజ్ఞ చేయించిరి. ఇతర ఖుద్దామ్‌ల వలె హుజూర్ స్వయముగా నిలబడి ప్రతిజ్ఞ చేసిరి. అహ్మద్, ఖుర్షీద్ వీరిద్దరు నా విశ్వసనీయులు, ప్రతి ఖిలాఫత్‌కు విశ్వసనీయులని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె పేర్కొనిరి.

వారి సతీమణి ఇట్లు తెలిపిరి. రాత్రి చదివే నవాఫిల్‌లో ఎంతగా దు:ఖించేవారనగా ఇల్లు మొత్తం దద్దరిల్లేది. అందులో వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొరకు, వర్తమాన ఖలీఫా కొరకు, జమాఅత్ కొరకు, తల్లిదండ్రుల కొరకు, సోదరులు, సోదరీమణుల కొరకు, భార్యా పిల్లల కొరకు, బంధువుల కొరకు దుఆలు చేసేవారు. ఫాతిహా అధ్యాయములోని పలు సూక్తులను అనేక సార్లు తమ నవాఫిల్‌లో చేదివేవారు. ఎంత చిన్న కానుక ఎవరైనా ఇచ్చినచో ఎంతో కృతజ్ఞత తెలిపేవారు. తిరిగి కానుక ఇచ్చేవారు లేదా ఇంటికి వెళ్ళి కృతజ్ఞత తెలిపేవారు లేదా ఉత్తరము వ్రాసి కృతజ్ఞత తెలిపేవారు. మరో విశిష్టత ఏమి వుండెననగా వారికి అప్పగించబడిన పనిని పూర్తి చేసేంత వరకు శాంతితో కూర్చునేవారు కాదు. విద్య అపూర్వం, జ్ఞాపక శక్తి అమోఘం. ఏ కథనము అయినా లేదా బంధుత్వమైనా వారిని అడిగినచో వారికి గుర్తుండేది. వచ్చిన ప్రతి ఆదాయము నుండి మొదట చందా చెల్లించి అనంతరం దానిని ఖర్చు చేసేవారు.

ఇద్దరు సోదరులు ఎల్లప్పుడు కలిసేవుండేవారని చాలా మంది నాకు వ్రాసిరి. నేను కూడ చూస్తుండేవాడిని. మా సోదరి ఇట్లు వ్రాసిరి. మిర్జా దావూద్ అహ్మద్ గారి సతీమణి ఇట్లనేవారు. అహ్మద్, ఖుర్షీద్ ఇద్దరు కలిసి ఎక్కడికో వెళ్తున్నట్లు నేను చూచినచో ఏదో జమాఅత్ సమస్య ఎదురైనదని నేను భావించేదానిని. ప్రతి అందోళనలో ఎంతో ధైర్యము, తెలివి తేటలతో పని చేసేవారు. ఖిలాపత్ పట్ల విధేయులై వుండిరి. జల్సా కొరకు ఇక్కడికి వచ్చివుండిరి. బలహీనత చాలా వుండెను. కర్ర పట్టుకోగలరని నేను వారికి సూచించగా ఇప్పుడు ఆదేశమందినందున తప్పక తీసుకోవలెనని తెలిపి వెంటనే కర్ర పట్టుకొనిరి. నాజిర్లు జమాఅతులను సందర్శించి ప్రతి ఇంటికి వెళ్ళి నా సలాం అందించగలరని కొన్ని సంవత్సరముల క్రితం నేను తెలిపివుంటిని. వీరికి సింధ్ ఇవ్వబడెను. వారి సతీమణి ఇట్లు

తెలిపిరి. తిరిగి వచ్చినప్పుడు కుంటుకుంటూ నడుస్తుండిరి. నేను వారినడగగా ఒకరి గృహముతో మెట్ల నుండి పడిపోయానని తెలిపిరి. ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో చూపించగా చిటికనేలు ఎముక పగిలివుండెను. రెండవ కాలి మోకాలిలో చిన్న ఫ్రాక్చర్ వుండెను. మీకు నొప్పి కాలేదా అని నేను వారినడిగితిని. నొప్పి కలిగేది. కాని వర్తమాన ఖలీఫా సందేశము ఇంటింటికి అందించవలసి వుండెను. అందేకు ఈ 11 రోజులు దానిని లెక్క చేయక నా పనిని ముగించుకొని వచ్చితిననిరి. వారి గరిష్ట కుమారులిట్లు వ్రాసిరి. హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహ్మ ప్రస్థానము చేసిన తరువాత హుజూర్ ఖుత్బా క్యాసెట్ మొట్ట మొదటగా వారి వద్దకు వచ్చేది. అప్పుడు చాలా శ్రద్ధతో అందరిని ప్రోగు చేసి హుజూర్ ఖుత్బా వినిపించేవారు. ఎమ్.టి.ఏ.వచ్చిన తరువాత ఖుత్బాలను వినుటలకు కూడ ప్రత్యేక ఏర్పాట్లు చేసేవారు. కుటుంబ సభ్యులందరు ఈ ఖుత్బా విన్నారా లేదా అని వాకబు చేసేవారు. పని మనుషులు లేదా బయట వున్న ఉద్యోగులు వినుటకు కూడ ప్రత్యేక ఏర్పాట్లు చేసేవారు.

వీరి కార్యాలయ ఒక సేవకుడిట్లు వ్రాసిరి. నజారత్ దీవాన్ నుండి వీరి తబాదిలా నాజిర్ ఆలాగా అయినప్పుడు వీరు స్వయముగా మాతో కలవడానికి వచ్చి, నేను మీతో వీడ్కోలు తీసుకోవడానికి వచ్చానని అనగా మేము దు:ఖములో మునిగిపోతిమి. మియా గారు మీరిక్కడే వుండండి లేదా మమ్ములను కూడ మీతో తీసుకెళ్ళండని అంటిమి. నేను ఖలీఫతుల్ మసీహ్ ఆదేశముతో వెళ్ళుచున్నానని చిరునవ్వుతో అనిరి. అనంతరం తమ దేవుని ఆదేశముతో అతని వద్దకు వెళ్ళిపోయిరి. హుజూర్ ఇట్లనిరి. ప్రతి ఒక్కరు తమ సమయము వచ్చినప్పుడు వెళ్లవలసిన చోటకు వారు వెళ్ళిపోయిరి. కాని అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు తమ జీవితమును గడిపేందుకు ప్రయత్నించు వారే అదృష్టవంతులు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సత్కర్మలను అవలంభించుటకు, వారి పుణ్యములను కొనసాగించుటకు వారి సంతానమును అనుగ్రహించుగాక! వారు విశ్వసనీయతతో ఏ విధముగా తమ సమర్పణను నిర్వహించినట్లు, తమ సేవలను అందించినట్లు సర్వ జీవిత వాఖిఫీన్లను, పదవిదారులను అనుగ్రహించుగాక! సత్యవంతులు, పుణ్యులు, విశ్వసనీయత, వినమ్రత, విధేయతతో సేవలందించు సేవలకులను జమాఅత్‌నకు అల్లాహ్ తఆలా భవిష్యత్తులో కూడ ప్రసాదించుగాక!

నేడు నేను చదివించాల్సిన రెండవ అంత్యక్రియ ప్రార్థన గౌ॥ దీపానుప్రుఖూత్ గారిది. వారు 26 జనవరిన 47 సం॥ల వయసులో మృతి చెందిరి. -اناللهوانااليهراجعون. క్రైస్తవ మతము నుండి అహ్మదియ్యత్‌లో చేరినను అహ్మదీ అయినప్పటి నండి నిర్ణీత సమయములో నమాజ్ చదివేవారు. తహజ్జుద్ చదివేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ పఠించేవారు. వారు ఇస్లాం స్వీకరించినప్పుడు వివిధ వ్యాధుల వలన మరణశయ్యపై వుండిరి. వీరు అల్లాహ్‌తో కలిసినప్పటి నుండి వీరి హృదయము క్రొత్త శ్వాస తీసుకొంటున్నదని ముస్లిమేతరులైన వారి వైద్యులు అనేవారు. ఇస్లాం అహ్మదియ్యత్ స్వీకరించక ముందు వారికి హెపటైటిస్ సి వ్యాధి సోకెను. కాని బైఅత్ చేసిన తరువాత అల్లాహ్ తఆలా వారికి మహిమాన్వితముగా స్వస్థత కలిగించెను. ఈ మహిమాన్వితముగా స్వస్థతను తమ కుటుంబ సభ్యులతో పదే పదే ప్రస్థావించేవారు. రెండు సార్లు వీరు నాతో భేటి అయివుండిరి. ప్రతి సారి చాలా విశ్వసనీయత, వినమ్రతను ప్రదర్శించిరి. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! క్షమాపణ, కరుణతో వ్యవహరించు గాక! వారి కుటుంబము కూడ అహ్మదీ ముస్లిం కావాలనే వారి కోరికను అల్లాహ్ తఆలా పూర్తి చేయుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................